స్కెచ్

# మమకారం

"అమరశ్రీ"

"వాళ్ళ రాముడు చచ్చిపోయాడు" అన్నారు నలుగురూ తమకో పీడ విరగడైపోయినట్లు సంతోషిస్తూ. నేను సంతోషించనూ లేదు. ఏడవనూ లేదు. రాముడు బ్రతికుండటంవల్ల నాకేమీ నష్టమూ లేదు. చనిపోయినందువలన కూడ నాకేమాత్రమూ లాభం లేదు.

రోజూలానే భోజనంచేశాను. సన్నగా ఏడుపు వినిపిస్తోంది. సరే కనీసం చచ్చిపోయిన రాముడినైనా చూసివద్దామని బయలుదేరాను, బాలసుందరంగారింటివైపు. అసలు బాలసుందరం చాలా తెలివైనమనిషి. కాని అతను ఎంత తెలివైనమనిషో అంత చవటరకపువాడుకూడ ననుకుంటా నేను అప్పుడప్పుడూ.

బజారుతలుపు తీసేఉన్నది. లోపల అడుగు పెట్టాను. నేను తలుపు నెట్టిన చప్పుడు విని కాబోలు, బాలసుందరం పెళ్ళాం నాగేంద్రమ్మ రాగం పెద్దదిచేసింది. నాకు మాత్రం చెడ్డ చిరాకువేసింది. మామూలు ఆడవాళ్ళకంటె నాగేంద్రమ్మ కొంత కాకపోతే కొంత అయినా గొప్పేమో ననుకొనే వాళ్ళలో నేనొకడిని. చచ్చిపోయినవాళ్ళను చూడటానికి నేనెన్నడూ వెళ్ళను. ఎవరన్నా వెళతానంటే వద్దని నా సలహా. చచ్చిపోయిన శవాన్ని చూడటానికి మనంపోతే, ఆ చుట్టూజేరి ఏడిచే బంధువులు మరి కొంచెం పెద్దగా ఏడవటం మామూలు ఆచారం. ముఖ్యంగా ఆడవాళ్లు ఈ విషయంలో బాగా నేర్పరులు. శవాన్ని చూడటానికి ఎంతమంది వస్తే అంత ఎక్కువగా ఏడుస్తారు. వాళ్లందరూ పెద్దపెట్టున ఏడవటం ఆ చచ్చిన మనిషంటే తమకున్న ప్రేమనీ, అనురాగాన్నీ, సంబంధాన్నీ, అనుబంధాన్నీ వ్యక్తపరచేటందుకు. ముఖ్యంగా మనం ప్రతిరోజూ చూసే పతివ్రతలు చాలమంది ఈరకం వాళ్ళేనని నిరూపించవచ్చు.

కాని నేను రావటంచూసి నాగేంద్రమ్మ రాగం పెద్దది చేయగానే నాకుమాత్రం చెప్పరానంత కోపం వచ్చింది. తలుపు తోసుకొని వచ్చిన పాపానికి మరి మాట్లాడకుండా (ఏవిధంగా తిరిగిపోతాను.) పోయి కుర్చీలో కూర్చున్నా. దిగాలుపడినట్లు, విచారపడినట్లు, బాధపడుతున్నట్లు మాత్రం నటించదలచుకోలేదు. అట్లా నటించేవాళ్ళనీ, ఆ నటననీ చూస్తే నాకు పరమ అసహ్యంకూడ.

మా బజారులో ఒకప్రక్కన ఒక యింట్లో ఎవరో ఒకడు చనిపోయాడనుకోండి. ఆ ఇంటి పక్కవాళ్ళు, ముందువాళ్ళు, వెనకవాళ్లు చూసి రావటానికి పోతారు. ఎందుకు వాళ్లుపోయేది? చూసి, ఆ ఏడుస్తున్నవాళ్లను, నిజంగా విచారిస్తున్నవాళ్ళనీ ఓదార్చిరావటానికి. ఇందుకోసమే నని అందరూ అంగీకరిస్తారు. కాని ఆ చూడటానికి పోయినవాళ్లు చూసి ఓదార్చరారు. కాస్సేపు బాధపడి, బాధపడుతూన్నట్లు నటిస్తారు. నిజంగా ఏడుస్తున్నారనుకోవటం కోసం కళ్ళనీళ్ళు కూడా తెప్పించుకుంటారు కొందరు. నిజానికి, ఆమనిషి చనిపోయినందుకు వాళ్ళలో ఏఒక్కరూ విచారించకపోయినా ఎంతో అవస్థపడి, కష్టపడి, బాధపడి విచారించినట్లు కనపడటానికి ప్రయత్నిస్తారు. అంతమాత్రానికి వాళ్ళు బాధపడ్డారని ఎవరూ అనుకోరు, ప్రతివాళ్ళూ ఈ విధంగానే చేసేవాళ్లు కాబట్టి. ఆచనిపోయినవాడి బంధువులు గూడా అనుకోరు వాళ్ళందరూ నిజంగా బాధపడుతున్నారని. ఎందుచేతనంటే, వాళ్ళు కూడా ఆ విధంగా చేసేవాళ్ళు గనుక. రానురాను ఇది ఒక ఆచారమైపోయింది.

ఇది ఆచారమని ఆచేసేవాళ్లలో ఏఒక్కడూ అంగీకరించడు. అసలు ధైర్యంలేదు వాళ్ళకి. "ఇదొక ఆచారం. మేము దానిని అనుసరిస్తున్నాము" అని అనలేరు. కాని ప్రొద్దున లేచి రాత్రి మంచమెక్కేవరకూ చేసే పనులన్నీ ఇవే. ఏఒక్కడూ అంగీకరించడు తనొక పని చేస్తూ, ఆపని చేస్తున్నానని.

నేను వచ్చానని తెలిసిన తరువాత కళ్ల నీళ్లు తుడుచుకు కూర్చున్నాడు బాలసుందరం. నాకు ఆశ్చర్యం కలిగినమాట నిజం. రాముడు చచ్చిపోయినందుకు వాళ్లంతగా బాధపడవలసిన అవసరం నాకేమీ కనుపించలేదు.

రాముడిని ఓ చాపమీద పండుకోబెట్టారు. శవం తల వైపున నాగేంద్రమ్మా, కాళ్ళ వైపున బాలసుందరమూ విచారపడుతూ కూర్చున్నారు. నాకు గూడా ఏంచేయాలో తోచక కుర్చీలోంచి లేచి నిలబడ్డాను.

"ఇప్పుడు అందరికళ్లూ హాయిగా ఉన్నయ్" అన్నది నాగేంద్రమ్మ మరికొంచెం పెద్దగా ఏడవబోతూ.

బాలసుందరం మాట్లాడలేదు. నేనసలు మాట్లాడదలచుకోలేదు. నేను వచ్చినప్పుడు ఏవిధంగా కూర్చున్నారో నేను బయటకుపోయేటప్పుడు కూడా అట్లాగే కూర్చున్నారు. మెల్లగా బయటకు దారి తీశాను.

నేను బయటకు రాగానే నన్ను చూచి నవ్విన వాళ్ళలో మధుసూధనరావు మొట్ట మొదటివాడు. "ఎందుకు నవ్వుతావ్?" అని నిలబెట్టి అడుగుదామనిపించింది. అడగనుకూడ అడగకుండా, సత్తువకొద్దీ ఒక్క చెంపదెబ్బ కొడదామనుకొన్నాను.

వెధవ నవ్వు. వాళ్ళందరకూ చేతనయింది ఇదొక్కటే. నవ్వటం డబ్బుబెట్టి కొనక్కరలేదు. దానికి కంట్రోలు లేదు. చేతనయిన ప్రతి వారీ నవ్వటానికి ప్రయత్నిస్తారు.

వాడి పెళ్ళాం పదిరోజుల క్రితం చనిపోయింది. వాడు ఆరోజు మాత్రం ఏడిచినట్లు కనబడ్డాడు. పెళ్ళాం చచ్చినా ఏడవనివాడు, రాముడు చనిపోయినందుకు వాళ్ళిద్దరూ ఏడుస్తూంటే చూసి నవ్వుతున్నాడు.

మధుసూదనరావులాటి వాళ్ళు ప్రపంచంలో దేనిని చూసి బ్రతుకుతారో అర్థం కాదు. పెళ్ళాం చస్తే బాధపడని మధుసూదనరావు నాగరికత, వాళ్ళనుచూసి నవ్వింది.

బాలసుందరం, నాగేంద్రమ్మా, పెంపుడు కుక్క రాముడు చనిపోయినందుకు నిజానికి పెద్దగా ఏడవలేదు మనిషి చనిపోతే అందరూ ఏడిచినట్లుగా, వీళ్ళిద్దరూ నిజంగా పూర్తిగా విచారపడుతున్నారని అందరకూ తెలుసు. ఆత్మీయులు చనిపోతేనే బాధపడటం తెలియని మధుసూదనరావు లాటివాళ్లు వాళ్లని చూసి నవ్వారు. పెళ్ళాం చనిపోతే సంతోషించాడు పీడ విరగడై పోయినందుకు మధుసూదనరావు.

ఇదంతా ఆలోచించుకుంటూ ఇంట్లోకి పోయి వరండాలో చతికిలబడ్డాను. బాలసుందరంగారి ఇంటి యజమానురాలు మా ఇంట్లో ఆడవాళ్ళతో ఏదో మాట్లాడుతున్నది. నన్ను చూచి త్వరత్వరగా బయటకు వచ్చింది.

"పాకేశారా నాయనా! ఆ కుక్కని" అన్నది నా పంక జూస్తూ, అదోరకంగా నవ్వుతూ.

"మీరు చూడలేదా?" అన్నా!

"వెధవకుక్క. దానిని పారేసేనరకూ నేను ఇంటివైపే పోదలచుకోలేదు. పైగా దాని చుట్టూ చేరి ఏడుస్తున్నారు ఇద్దరూ" అన్నదామె చెయ్యి తిప్పుతూ.

"ఇప్పట్లో పారేయరట" అన్నా నాకు కోపంవచ్చి.

"పోనీండి. ఉంచుకోనీయండి" అంటూ వెళ్ళిపోయింది.

ఆ కుక్క ఈమెకేమి హానిచేసిందో ఎవడికీ తెలియదు. వాళ్ళు ఆ కుక్కను పెంచుకుంటూంటే ఈమె కిదో రకమైన కడుపుమంట. దానిని కడుపుమంట అనాలో, మరేమనాలో తెలీదు. అది అల్లరి చేస్తుందని అంటుందీమె. దొడ్లోనూ, వంటింట్లోనూ విచ్చలవిడిగా తిరుగుతుందని ఈమెకు కోపం.

కాని ఈమె కొడుకు సంగతి ఏమిటి? ఈమె కొడుకు చేయరాని నీచపుపనులన్నీ చేస్తాడు. అటువంటి కొడుకు వంటఇంట్లోకి రావచ్చు. నెత్తిమీద ఎక్కనూవచ్చు. అడ్డమైనా తిరుగుళ్ళూ తిరిగిన కొడుకు పవిత్రుడు. ఈమె నీతి, నియమమూ, మంచీ ఇవి.

మరునాడు నేనే మావాడింటి దగ్గరనుంచి రెండు కుక్కపిల్లలను తీసుకొచ్చి బాలసుందరంగారికిచ్చాను, పెంచుకోవటానికి. ఆ రోజు నుంచీ ఈ రోజువరకూ ఆ ఇంటి యజమానురాలు మళ్ళా మా గడపతొక్కిన పాపాన పోలేదు.

నేను వచ్చానని తెలిసిన తరువాత కళ్ల నీళ్లు తుడుచుకు కూర్చున్నాడు బాలసుందరం. నాకు ఆశ్చర్యం కలిగినమాట నిజం. రాముడు చచ్చిపోయినందుకు వాళ్లంతగా బాధపడవలసిన అవసరం నాకేమీ కనుపించలేదు.

రాముడిని ఓ చాపమీద పండుకోబెట్టారు. శవం తలవైపున నాగేంద్రమ్మా, కాళ్ళవైపున బాలసుందరమూ విచారపడుతూ కూర్చున్నారు. నాకు గూడా ఏంచేయాలో తోచక కుర్చీలోంచి లేచి నిలబడ్డాను.

“ఇప్పుడు అందరికళ్లూ హాయిగాఉన్నయ్” అన్నది నాగేంద్రమ్మ మరికొంచెం పెద్దగా ఏడవబోతూ.

బాలసుందరం మాట్లాడలేదు. నే నసలు మాట్లాడదలచుకోలేదు. నేను వచ్చినప్పుడు ఏవిధంగా కూర్చున్నారో నేను బయటకుపోయే టప్పుడు కూడా అట్లాగే కూర్చున్నారు. మెల్లగా బయటకు దారి తీశాను.

నేను బయటకు రాగానే నన్ను చూచి నవ్విన వాళ్ళలో మధుసూధనరావు మొట్ట మొదటివాడు. “ఎందుకు నవ్వుతావ్?” అని నిలబెట్టి అడుగుదామనిపించింది. అడగనుకూడ అడగకుండా, సత్తువకొద్దీ ఒక్క చెంపదెబ్బ కొడదా మనుకొన్నాను.

వెధవ నవ్వు. వాళ్ళందరకూ చేతనయింది ఇదొక్కటే. నవ్వటం డబ్బుబెట్టి కొనక్కర లేదు. దానికి కంట్రోలు లేదు. చేతనయిన ప్రతి సారీ నవ్వటానికి ప్రయత్నిస్తారు.

వాడి పెళ్ళాం పదిరోజుల క్రితం చనిపోయింది. వాడు ఆరోజు మాత్రం ఏడిచినట్లు కనబడ్డాడు. పెళ్ళాం చచ్చినా ఏడవనివాడు, రాముడు చనిపోయినందుకు వాళ్ళిద్దరూ ఏడుస్తూంటే చూసి నవ్వుతున్నాడు.

మధుసూదనరావులాటి వాళ్ళు ప్రపంచంలో దేనిని చూసి బ్రతుకుతారో అర్థం కాదు. పెళ్ళాం చస్తే బాధపడని మధుసూదనరావు నాగరికత, వాళ్ళనుచూసి నవ్వింది.

బాలసుందరం, నాగేంద్రమ్మా, పెంపుడు కుక్క రాముడు చనిపోయినందుకు నిజానికి పెద్దగా ఏడవలేదు మనిషి చనిపోతే అందరూ ఏడిచినట్లుగా, వీళ్ళిద్దరూ నిజంగా పూర్తిగా విచారపడుతున్నారని అందరకూ తెలుసు. ఆత్మీయులు చనిపోతేనే బాధపడటం తెలియని మధుసూదనరావు లాటివాళ్లు వాళ్లని చూసి నవ్వారు. పెళ్ళాం చనిపోతే సంతోషించాడు పీడ విరగడై పోయినందుకు మధుసూదనరావు.

ఇదంతా ఆలోచించుకుంటూ ఇంట్లోకి పోయి వరండాలో చతికిలబడ్డాను. బాలసుందరంగారి ఇంటి యజమానురాలు మా ఇంట్లో ఆడవాళ్ళతో ఏదో మాట్లాడుతున్నది. నన్ను చూచి త్వరత్వరగా బయటకు వచ్చింది.

“పాకేశారా నాయనా! ఆ కుక్కని” అన్నది నావంక జూస్తూ, అదోరకంగా నవ్వుతూ.

“మీరు చూడలేదా?” అన్నా!

“వెధవకుక్క. దానిని పారేసేవరకూ నేను ఇంటివైపే పోదలచుకోలేదు. పైగా దాని చుట్టూ చేరి ఏడుస్తున్నారు ఇద్దరూ” అన్నదామె చెయ్యి తిప్పుతూ.

“ఇప్పట్లో పారేయరట” అన్నా నాకు కోపంవచ్చి.

“పోనీండి. ఉంచుకోనీయండి” అంటూ వెళ్ళిపోయింది.

ఆ కుక్క ఈమెకేమి హానిచేసిందో ఎవడికీ తెలియదు. వాళ్ళు ఆ కుక్కను పెంచుకుంటూంటే ఈమె కిదో రకమైన కడుపుమంట. దానిని కడుపుమంట అనాలో, మరేమనాలో తెలీదు. అది అల్లరి చేస్తుందని అంటుందీమె. దొడ్లోనూ, వంటింట్లోనూ విచ్చలవిడిగా తిరుగుతుందని ఈమెకు కోపం.

కాని ఈమె కొడుకు సంగతి ఏమిటి? ఈమె కొడుకు చేయరాని నీచపుపనులన్నీ చేస్తాడు. అటువంటి కొడుకు వంటఇంట్లోకి రావచ్చు. నెత్తిమీద ఎక్కనూవచ్చు. అడ్డమైనా తిరుగుళ్ళు తిరిగిన కొడుకు పవిత్రుడు. ఈమె నీతి, నియమమూ, మంచీ ఇవి.

మరునాడు నేనే మావాడింటి దగ్గరనుంచి రెండు కుక్కపిల్లలను తీసుకొచ్చి బాలసుందరం గారికిచ్చాను, పెంచుకోవటానికి. ఆ రోజు నుంచీ ఈ రోజువరకూ ఆ ఇంటి యజమానురాలు మళ్ళా మా గడపతొక్కిన పాపాన పోలేదు.